# చదువే విలువైన ఆస్తి

**- ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్**

**- టాలెంట్ టెస్ట్ ద్వారా ఎంపికైన 100 మంది విద్యార్థుల చదువుకయ్యే ఖర్చును భరిస్తామని వెల్లడి**









**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 05**

డి జె ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలు సౌత్ బైపాస్ రోడ్డు లోని హర్షిణి కాలేజీలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ కుమార్తెలు దామచర్ల అనిషా లక్ష్మి, దామచర్ల తనూజ లక్ష్మిల పర్యవేక్షణలో డిజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5వ తరగతి చదువున్న విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ కు విద్యార్థుల నుండి విశేష స్పందన లభించింది. 1200 మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్ కి హాజరయ్యారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్, నాగసత్య లత దంపతులు పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. దామచర్ల జనార్దన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ డీజే ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చాటిన 100 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారి చదువులకు అయ్యే ఖర్చును భరించనున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల విషయాలలో శ్రద్ధ వహించి పిల్లలను బాగా చదివించాలని ఆ చదువే రేపటికి వారికి ఆస్తి అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల సంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ రంజన్ మిశ్రాకు పుష్ప గుచ్చాలు అందజేత

**- రాజీవ్ రంజన్ మిశ్రాతో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తదితరుల మర్యాద పూర్వక భేటీ**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 05**

ఎస్సి కులాల ఉప వర్గీకరణకు సంబంధించి విజ్ఞప్తులను స్వీకరించేందుకు రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆదివారం ఒంగోలుకు విచ్చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను స్థానిక ఎన్ ఎస్ పి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చాలు అందజేశారు. అంతకముందు రాజీవ్ రంజన్ మిశ్రా కి జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న, ఒంగోలు డి.ఎస్పీ రాయపాటి శ్రీనివాస రావు, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్ స్వాగతం పలికి పుష్ప గుచ్చాలు అందజేశారు.

## నూతన లైఫ్ హస్పటల్ ప్రారంభం

**డాక్టర్ ఆయేషా ఫార్దన**





**పెన్ పవర్, కంభం జనవరి 5**

కంభం పట్టణంలో నూతనంగా లైఫ్ హాస్పిటల్ ప్రారంభించడం జరిగింది . మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మన్నే రవీంద్ర ప్రారంభించారు. డాక్టర్ షేక్ ఆయేషా ఎండి స్త్రీల వ్యాధి నిపుణులు. నూతనంగా ఏర్పాటు చేసిన లైఫ్ హాస్పటల్ స్త్రీల కోసం ప్రత్యేకంగా గొప్ప అవకాశమని భావిస్తున్నారు .ప్రత్యేకంగా స్త్రీల వైద్యనిపుణులు ప్రారంభించడం ఈ ప్రాంత వాసి గా భావిస్తున్నారు. నూతన హాస్పిటల్ లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచడం జరిగింది వైద్యశాలకు వచ్చిన రోగులను డాక్టర్ ఆయేషా చూడడం జరిగింది. మంచి వైద్యం అందించి ఈ ప్రాంత మహిళలకు మేలు జరుగుతుందని అందరు భావిస్తున్నారు.

## విద్యుత్ టారిఫ్ లపై 7 న బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ

**- ఏపీసీపీడీసీఎల్ ఎలక్ట్రికల్ ఎస్ఈ కట్టా. వెంకటేశ్వర్లు**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 05**

రాష్ట్రం లోని విద్యుత్ వినియోగదారుల విద్యుత్ టారిఫ్ నిర్ణయించుటకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఏపిఈఆర్సి) ఈ నెల 07, 08, 10 వ తేదీలలో విజయవాడ, కర్నూల్ నుంచి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఏపీసీపీడీసీఎల్, ఒంగోలు ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఏపిఈఆర్సి) ఆధ్వర్యంలో 2025-2026 సంవత్సరానికి విద్యుత్ టారిఫ్ సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో అన్ని విద్యుత్ డివిజన్, సర్కిల్ కార్యాలయం నుండి ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నారన్నారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు అనగా 07.01.2025, 08.01.2025 న విజయవాడలో మరియు 10.01.2025 తేదీలో కర్నూల్ నందు ఉదయం 10.30 గంటల నుండి మద్యాహ్నం 01.00 గంట వరకు వ్యక్తిగతంగా, మరలా మధ్యాహ్నం 02.00 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యుత్ వినియోగదారులు తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు. ప్రకాశం జిల్లా నుండి ఒంగోల్ సర్కిల్ ఆఫీసు కార్యాలయం నందు కందుకూర్ డివిజన్, కనిగిరి డివిజన్, దర్శి డివిజన్, మార్కాపురం డివిజన్ కార్యలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అభిప్రాయాలను మధ్యాహ్నం 02.00 గంటల నుండి సాయంత్రం 4.30 లోపు తెలియజేయవచ్చని తెలిపారు. సదరు అభిప్రాయాలను ఏపిఈఆర్సి వెబ్ సైట్ నందు కూడా అప్లోడ్ చేయవచ్చని అన్నారు. వ్యక్తిగతంగా తెలియజేయాలనుకునే వినియోగదారులు ముందుగానే తమ పేర్లను ఏపిఈఆర్సి సెక్రటరీ వారి దగ్గర రిజిస్టర్ చేసుకొని 7,8న విజయవాడలో,10న కర్నూల్ లో హాజరై తెలియజేయగలరని పేర్కొన్నారు. కావున వినియోగదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఏపీసీపీడీసీఎల్, ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు తెలియజేశారు.



## అయ్యప్ప స్వామి దేవస్థానంలో అన్నదానం నిర్వహించిన పందిటి హరీష్ కుటుంబ సభ్యులు

**పందిటి హరీష్ పుట్టినరోజు సందర్భంగా**





**పెన్ పవర్ పామూరు జనవరి 05**


పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆదివారం పందిటి హరీష్ ధర్మపత్ని దివ్య లహరి కుమారుడు విక్రమ్ కృష్ణ ,తల్లి సుధాయిణి అయ్యప్ప స్వాములకు, భవాని స్వాములకు, ఆంజనేయ స్వాములకు, శివమాల స్వాములకు ఆదివారం పందిటి హరీష్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పందిటి హరీష్ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని అన్నపూర్ణాదేవి ఆహారశాలలో కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్య లు పందిటి హరీష్ కుటుంబ సభ్యులకు స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కావిటి సుబ్బయ్య,నాగి వెంకట్ స్వామి (రియల్ ఎస్టేట్ )కంబాల రోశయ్య, ఓగూరి నరసింహారావు, నరసింహారావు అయ్యప్ప స్వాములు, మాలలు ధరించిన స్వాములు పాల్గొన్నారు.

## దొనకొండ జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి

**1985 -1986 సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళన**





**దొనకొండ జనవరి 05 పెన్ పవర్**

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఘనంగా నిర్వహించి 35 ఏళ్ల తదుపరి ఒకరినొకరు కలుసుకొని సంతోషంతో ఆనంద ఉత్సవాలుగా జరుపుకోవడం జరిగింది ప్రకాశం జిల్లా దొనకొండ లో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు1985-1986 సంవత్సరం పదవ తరగతిపూర్వ విద్యార్థుల వారి వారి వృత్తులను పరిచయాలు చేసుకుంటూ కలయికలో భాగంగా100 పైన ఒకరినొకరు సంతోషంతో శుభాకాంక్షలు చెప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎంఈఓ 2 షేక్ అమీర్. జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వివి రామాంజనేయులు. పలు విద్యాలయాల్లో ప్రధానోపాధ్యాయులుగా 1985 - 1986 సంవత్సరం విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండి ఈ విధంగా కలుసుకోవడం ఆనందదాయకమంటూ ఒకరినొకరు ప్రశంసలు తెలియజేసుకుంటూ ప్రేమ విందులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి నాగమల్లి కన్వీనర్ గా అందర్నీ గ్యాదర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం వెంకటేశ్వర్లు, కాంతారావు, కొండ జాన్సన్, షేక్ మహబూబ్ బాషా, జీ వసంత కుమార్, కొండా వెంకటేశ్వర్లు, వెంకట్రామయ్య. దొరై రాజ్, సుబ్రహ్మణ్యం జే హేంద్రీ, ఎస్కే సలాం భాష, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం మీకోసం కార్యక్రమం రద్దు

**దొనకొండ జనవరి 05 పెన్ పవర్**

మండలంలోని ప్రజలందరికీ తెలియజేయుట ఏమనగా ఒంగోలులోని కలెక్టరేట్లో సోమవారం నిర్వహించాల్సిన మీకోసం కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజీవ్ రంజన్ మిశ్రా వన్ మ్యాన్ కమిషన్ పర్యటన జిల్లాలో ఉన్నందున, సోమవారం పీజిఆర్ఎప్ హాలులో దళితుల నుంచి అర్జీలు సేకరించే కార్యక్రమం ఉన్న నేపథ్యంలో రద్దు చేసినట్లు తెలిపారు. దూరప్రాంతాల ప్రజలు ఎవరూ ఒంగోలు రావద్దని ఆమె కోరారు.



